TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్ సంపుటి :01 సంచిక : 194 మంగళవారం 18-03-2025 పేజీలు : 06 వేల : 05/-

## బడ్జెట్లో చేనేత , పవర్లూమ్ రంగాలకు

### 2000 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాలి

### ఆయా రంగాలపై ఆధారపడ్డ కార్మికులకు ఉపాధి కల్పించాలి

### -డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వినతి



**హైదరాబాద్ (మన వెలుగు ) మార్చి 17 :** చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ ఆధ్యక్షులు చెరుపల్లి సీతారాములు ,%జ×ఖ% పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ , ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్ , ఉపాధ్యక్షులు కోడం రమణ , చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ బృందం నాయకులు అసెంబ్లీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కను వేములవాడ శాసనసభ్యులు , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారితో కలిసి రాష్ట్రంలో చేనేత , పవర్లూమ్ రంగాల అభివృద్ధికి బడ్జెట్లో 2000 కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించాలని వినతిపత్రం అందించడం జరిగింది. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ ప్రాంగణంలో డిప్యూటీ సీఎంకు వారు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు చెరుపల్లి సీతారాములు , పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత , పవర్లూమ్ పరిశ్రమలలో నెలకొన్న సంక్షోభం వలన రాష్ట్రంలో 15 నెలల కాలంలోనే సరైన ఉపాధి లేక దాదాపు 30 మంది నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుని చనిపోయారని రాష్ట్రంలో నేతన్నల ఆత్మహత్యలు నివారించి చేనేత , పవర్లూమ్ రంగాలపై ఆధారపడి పనిచేస్తున్న వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పించాలన్నా ప్రభుత్వం బడ్జెట్ లో 2000 కోట్ల రూపాయలు కేటాయిస్తేనే అది సాధ్యమవుతుంది అన్నారు. సిరిసిల్లాలో పవర్లూమ్ కార్మికుల ఉపాధి కల్పనలో భాగంగా ఇప్పటికే షెడ్ల నిర్మాణం పూర్తయిన వర్కర్ టు ఓనర్ పథకాన్ని పూర్తిచేసి కార్మికులకు అందించాలని , కార్మికులకు రావాల్సిన 2023 సంవత్సరం 10% యారన్ సబ్సిడీ డబ్బులు 9 కోట్ల రూపాయలను వెంటనే కార్మికులకు అందించాలని , కార్మికుల ఉపాధి కోసం ప్రభుత్వం ఉత్పత్తి చేయిస్తున్న మహిళా పొదుపు సంఘాల మహిళలకు అందించే చేరుల వస్త్రానికి కార్మికులకు రోజుకు 1000 /- రూపాయల వేతనం వచ్చే విధంగా కూలీ నిర్ణయించి ఇవ్వాలని , సిరిసిల్లలో పవర్లూమ్ పరిశ్రమలకు సంబంధించి సెస్ సంస్థ విధించిన బ్యాక్ బిల్డింగ్ అదనపు విద్యుత్తు చార్జీలు 30 కోట్ల రూపాయలను రద్దు చేయాలని , కుటీర పరిశ్రమ ఆసాములకు 10 హెచ్.పీల వరకు ఉచిత విద్యుత్ అందించాలని అదేవిధంగా టెక్స్ టైల్ పార్కులో విద్యుత్తు భారంతో మూతపడిన పరిశ్రమలను తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా 50% విద్యుత్ రాయితీ అందించాలని , చేనేత , పవర్లూమ్ రంగాలకు సంబంధించి అన్ని రకాల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రంలో చేనేత , పవర్లూమ్ పరిశ్రమల అభివృద్ధి జరగాలన్నా కార్మికులకు ఉపాధితో పాటు మెరుగైన వేతనాలు రావాలన్నా ప్రభుత్వం తప్పకుండా బడ్జెట్ లో 2000 కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని లేకుంటే రాష్ట్రంలోని చేనేత , పవర్లూమ్ కార్మికులందరితో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలు పై అసెంబ్లీ లో చర్చించండి

### - అంబేద్కర్ అభయహస్తం తక్షణమే అమలు చేయాలి

### - ఎమ్మెల్యే కూనంనేని, కాలేరు వెంకటేష్ లకు దళిత సంఘాల వినతి



**హైదరాబాద్ (మన వెలుగు ) మార్చి 17 :** కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఎస్సీ, ఎస్టీ లకు ఇచ్చిన ఎన్నికల హమిలను అధికారం లోకి రాగానె విస్మరించినందున ఎన్నికల హమిల పై అసెంబ్లీ లో చర్చించాలని దళిత సంఘాలు సోమవారం హైదర్ గూడ ఎమ్మెల్యే క్వార్టర్లలో సిపిఐ శాసనపక్ష నేత కూనంనేని సాంబశివరావు అంబర్ పేట ఎమ్మెల్యే కాలే వెంకటెశంలకు వినతిపత్రాలు అందజేశారు. అసెంబ్లీలో చర్చిస్తామని ఎమ్మెల్యేలు హమి ఇచ్చారు.అనంతరం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో దళిత సంఘాల నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రాంప్రసాద్‌డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ పియంసి రాష్ట్ర కోఆర్డినేటర్ ఎస్ శివలింగం డిబిఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు జి నరసింహ లు మాట్లాడుతూ టిఅర్ఎస్ ప్రభుత్వం అమలు చెసిన దళిత బంధు పథకం స్థానంలో అంబేద్కర్ ఆభయ హస్తం పేరుతో ప్రతి కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సహయాన్ని అందజెస్తామనె హమి నేటికి కార్యరూపం దాల్చలేదన్నారు బడ్జెట్‌లో మొక్కుబడిగా నిధులు కేటాయించి చెతులు దులుపుకున్నదని చెప్పారుఎస్సీ ల రిజర్వేషన్ లను 18 శాతం పెంచుతామన్న హమిని సైతం విస్మరించిందన్నారు ఎస్సీ కార్పొరేషన్ ను మాల,మాదిగ ,ఉపకులాల కార్పొరేషన్ లుగా విభజిస్తామనె హమి పట్టించుకొవడం లేదన్నారు ఎస్సీ కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించినప్పటికి కొత్త యాక్షన్ ప్లాన్ విడుదల చెయడం లేదన్నారు గతంలో ని పెండింగ్ సబ్సిడీ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పేదలకు భూపంపిణి ని అటకెక్కించారని చెప్పారు దాడులకు గురవుతున్నఎస్సీ ఎస్టీ అట్రాసిటి బాధితులకు తక్షణ సహయం, నష్టపరిహారం అందించడం లేదన్నారు పునరావాసం కల్పించడంలేదని 41 సిఅర్పిసి పేరుతో నిందితులకు స్టేషను బెయిల్ ఇస్తుండటంతో దాడులు మరింత పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఎస్సీ, ఎస్టి ల పై దాడులను సమిక్షించి ఆరికట్టేందుకు ఎస్సీ,ఎస్టి అట్రాసిటి చట్టం ప్రకారం సంవత్సరంలో రెండుసార్లు ముఖ్యమంత్రి అధ్యక్షతన జరగాల్సిన హైపవర్ కమిటి సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు ఎస్సీ ఎస్టీ ఎస్ డిఎఫ్ చట్టం ప్రకారం 2011 జనాభా లెక్కల ప్రకారం నిధుల కేటాయిస్తున్నప్పటికి ఖర్చు అంతంతా మాత్రమేనని చెప్పారు .2024-25 బడ్జెట్ లో ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధి కింద 33,127 వేల కోట్లను కేటాయించగా కేవలం 9,824 కోట్లను మాత్రమే ఖర్చు చేశారు. ఖర్చు 29.7 శాతం మాత్రమే. దాదాపు పది శాఖలు ఒక్క రూపాయి కూడ ఖర్చు చెసిన పాపానికి పొలేదన్నారు .ఆర్థిక సంవత్సరం ముగిసి మళ్ళీ బడ్జెట్ వస్తున్నప్పటికి ఇంకా 23,303 కోట్లను ఖర్చు చేయకుండా నిర్లక్ష్యం చెస్తున్నారని విమర్శించారు ఎస్సీ ఎస్టీల నిధుల కేటాయింపులు సంక్షేమంపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని దళిత అభివృద్ధి శాఖకు తక్షణమే మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు మీ సమావేశంలో కేవీపీఎస్ నగర కార్యదర్శి బిట్ర సుబ్బారావు ఎం ఎస్ ఎస్ ఉద్యోగ విభాగం రాష్ట్ర అధ్యక్షులు సి హెచ్ అరుణ్ కుమార్ మహేందర్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర మాజీ మంత్రి దేబేంద్ర ప్రధాన్ కన్నుమూత

**న్యూ డిల్లీ మార్చి 17 :** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇంట విషాదం నెలకొంది. ఆయన తండ్రి, కేంద్ర మాజీ మంత్రి దేబేంద్ర ప్రధాన్ కన్నుమూశారు. ప్రస్తుతం ఆయన వయసు 84. అనారోగ్యం కారణంగా సోమవారం కన్నుమూశారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ నేతలు సంతాపం తెలుపుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం దేబేంద్ర ప్రధాన్ భౌతికకాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు.

## స్కాలర్ షిప్ లను 2022లో కేంద్రం నిలిపివేసింది

### రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడింది : మంత్రి సీతక్క



**హైదరాబాద్ మార్చి 17 :** పిల్లలకు పౌష్టికాహారం అందించాలనేది ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి సీతక్క తెలిపారు. విద్యకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఆమె శాసన సభలో మాట్లాడుతూ.. విద్యార్థుల కాస్మొటిక్ ఛార్జీలు కూడా 212 శాతం పెంచామని చెప్పారు. కల్తీ ఆహారం వంటి ఘటనలపై వెంటనే చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. మహిళా ఐఎఎస్ అధికారులు నైట్ హాల్ట్ చేయాలని చెప్పామని, వివిధ హెూదాల్లోని రాజకీయ నాయకులు కూడా నైట్ హాల్ట్ చేస్తున్నారని వెల్లడించారు. ఎనిమిదో తరగతి వరకు అందించే స్కాలర్ షిప్ లను 2022లో కేంద్రం నిలిపివేసిందని మండిపడ్డారు. కేంద్రం డైట్ ఛార్జీలు, స్కాలర్ షిప్ ల నిలిపివేతతో రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడిందని సీతక్క పేర్కొన్నారు.

## బలూచిస్తాన్‌లో ఉగ్ర దాడి



పాకిస్తాన్‌లోని కల్లోలిత బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో బలూచ్ తీవ్రవాదులు ఆదివారం సాగించిన ఉగ్ర దాడిలో కనీసం ఐదుగురు భద్రతా సిబ్బంది మరణించగా, డజను మందికి పైగా గాయపడ్డారు. ఆ ప్రావిన్స్‌లోని నోష్కి జిల్లాలో ఎదురుకాల్పుల సంఘటనలో ఆత్మాహుతి బాంబర్ సహా నలుగురు ఉగ్రవాదులు హతమైనట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఒక ఆత్మాహుతి బాంబర్ పేలుడుపదార్థాలతో నిండిన వాహనంతో నుష్కి దల్బందిన్ జాతీయ రహదారిపై పారామిలిటరీ ఫ్రాంటియర్ కోర్ (ఎఫ్‌సి) వాహనశ్రేణిలోకి దూసుకుపోయినట్లు స్థానిక పోలీస్ స్టేషన్ చీఫ్ జాఫరుల్లా సుమలాని తెలిపారు. దాడి స్థలంలో సేకరించిన ఆధారాలను బట్టి ఆత్మాహుతి బాంబర్ పేలుడువస్తువులతో నిండిన వాహనంతో ఎఫ్‌సి కాన్వాయ్‌లోకి దూసుకుపోయినట్లు తేలిందని సుమలాని చెప్పారు. ఆ దాడి జరిగిన వెంటనే భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగి ఆత్మాహుతి బాంబర్ సహా నలుగురు ఉగ్రవాదులను హతమార్చినట్లు 'ఎక్స్‌ప్రెస్ ట్రైబ్యూన్' దినపత్రిక తెలియజేసింది. నిషిద్ధ బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ (బిఎల్ఎ) తీవ్రవాదులు ఆ దాడికి పాల్పడినట్లు కూడా భద్రత దళ వర్గాలను ఉటంకిస్తూ పత్రిక తెలియజేసింది. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, దేశీయాంగ శాఖ మంత్రి మోహ్సిన్ నఖ్వీ, బలూచిస్తాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగ్తి ఆ దాడిని ఖండించారు. ఆ ఘటనలో ప్రాణ నష్టం పట్ల వారు విచారం వెలిబుచ్చారు.

# ఇది పార్టీ పథకం కాదు.. ప్రజల పథకం

- రాజీవ్ యువ వికాసం ద్వారా నియోజకవర్గానికి 4 నుంచి 5 వేల మందికి ఉపాధి
- రూ.50వేల నుంచి రూ. 4 లక్షల వరకు మంజూరు చేస్తాం
- దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించాం
- జూన్ 2 న లబ్ధిదారుల జాబితా ప్రకటన
- రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభ కార్యక్రమంలో సీఎం రేవంత్
- మంత్రులను తొలగిస్తేనే నాకు పరిపాలనపై పట్టున్నట్టా...?
- అన్నింటినీ సరిదిద్దుకుంటూ ముందుకెళ్లటమే తన విధానమంటూ వ్యాఖ్యలు





**హైదరాబాద్ (మన వెలుగు ) మార్చి 17 :** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు, అందుకనుగుణంగా ఆర్థికం సాయం చేసేందుకు రూపొందించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సోమవారం శాసనసభ ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు, పలువురు శాసనసభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలోనే 54 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలును భర్తీ చేశామని చెప్పారు. తొలి ఏడాదిలోనే ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం మరొకటి లేదన్నారు. రాష్ట్రంలో 50లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని గుర్తు చేశారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న 65 లక్షల మంది మహిళలకు త్వరలోనే 1.20 కోట్ల నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఈ రకంగా రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. తనకు పరిపాలనపై పట్టు లేదంటూ కొందరు కామెంట్లు చేస్తున్నారు, గత సీఎంల మాదిరిగా క్యాబినెట్ నుంచి మంత్రులను తొలగిస్తేనే పట్టున్నట్టా? అధికారులను తొలగించి, బదిలీలు చేస్తేనే పాలనపై పట్టు సాధించినట్టా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అన్నింటినీ సవ్యంగా సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లడమే తన విధానమని ఆయన స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలిగించడమే తన లక్ష్యమని తెలిపారు. ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పథకాల అమల్లో పారదర్శకంగా వ్యవహరించాలంటూ తమ పార్టీ ఎమ్మెల్యేలను, అసలైన అర్హులకే పథకాలను వర్తింపజేయాలంటూ అధికారులను ఆదేశించామని వివరించారు. మన సమాజానికి కుల గణన అనేది ఎక్స్ రే లాంటిందంటూ తమ నేత రాహుల్ గాంధీ చెప్పారని సీఎం వివరించారు. అది దేశమంతటా జరగాలంటూ ఆయన నొక్కి చెప్పారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లును కూడా ప్రవేశపెట్టామని అన్నారు. ఎస్సీల వర్గీకరణ కోసం 35 ఏళ్లుగా ఉద్యమం సాగుతోందనీ, దశాబ్దాలుగా నానుతున్న ఈ సమస్యపై కూడా అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టామని తెలిపారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో భారీగా అవినీతి, దుబారా జరిగాయని విమర్శించారు. ఈ క్రమంలో దుబారాను, ఖర్చునూ తగ్గించుకుంటూ అప్పులను చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. ఇతర రంగాలతో పోలిస్తే ఒక్క ఇసుక విక్రయంలోనే రోజువారీ ఆదాయం రూ.3 కోట్లు పెరిగిందనీ, జీఎస్టీ వసూళ్లలో 17 శాతం పెరుగుదల నమోదైందని వివరించారు. ధరల పెరుగుదలను నియంత్రించడంలో దేశంలోనే తెలంగాణ నంబర్‌వన్‌గా ఉందని సీఎం వ్యాఖ్యానించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూనే స్వయం ఉపాధి కల్పించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలంటూ నిరుద్యోగ యువతకు ఆయన సూచించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే గ్రూప్-1 పరీక్షలు నిర్వహించి, ఫలితాలను కూడా విడుదల చేశామని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నాలు జరిగేవనీ, ఇప్పుడు ఒక నోటిఫికేషన్‌కు మరో నోటిఫికేషన్‌కు మధ్య గ్యాప్ ఇవ్వాలంటూ నిరుద్యోగులు కోరుతున్నారని తెలిపారు.

# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం



**అమెరికా :** అమెరికాలోని ఫ్లోరిడాలో సోమవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తెలంగాణ వాసులు మృతి చెందారు. భారత కాలమానం ప్రకారం.. ఈరోజు తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం టేకులపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, ఆయన భార్య మాజీ సర్పంచ్ పవిత్రాదేవికి ఇద్దరు కుమార్తెలున్నారు. రెండో కుమార్తె ప్రగతి రెడ్డికి సిద్దిపేటకు సమీపంలోని బక్రి చప్రియాల్‌కు చెందిన రోహిత్ రెడ్డితో వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమారులున్నారు. రోహిత్ రెడ్డి తల్లి సునీత కూడా వారితోపాటే అమెరికాలో ఉన్నారు. ప్రగతిరెడ్డి, రోహిత్ రెడ్డి, వారి ఇద్దరు పిల్లలు, సునీత కారులో వెళుతుండగా ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ప్రగతిరెడ్డి, పెద్ద కుమారుడు అర్విన్, సునీత అక్కడికక్కడే మృతిచెందారు. రోహిత్ రెడ్డి, చిన్నకుమారుడు గాయాలతో బయటపడ్డారు. ఘటన జరిగిన సమయంలో రోహిత్ కారు నడిపారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతులను తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం టేకులపల్లికి చెందిన ప్రగతిరెడ్డి (35), ఆమె కుమారుడు అర్విన్ (6), అత్త సునీత (56)గా గుర్తించారు. సమాచారం తెలిసిన వెంటనే ప్రగతిరెడ్డి తల్లిదండ్రులు మోహన్ రెడ్డి, పవిత్రాదేవి అమెరికాకు బయలుదేరారు. మృతులకు ఫ్లోరిడాలోనే దహన సంస్కారాలు చేస్తామని కుటుంబసభ్యులు తెలిపారు. ఈ విషాద వార్తతో టేకులపల్లిలో విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు

# అమెరికాలో ప్రకృతి విపత్తుల బీభత్సం



మధ్య, దక్షిణ అమెరికా వ్యాప్తంగా టోర్నడోలు, పెను గాలులు సృష్టించిన బీభత్సంలో ఇళ్లు ధ్వంసమయ్యాయి, పాఠశాలలు తుడిచిపెట్టుకునోయాయి, సెమీట్రాక్టర్ ట్రెయిలర్లు పల్టీకొట్టాయి. పెను తుపానుకు కనీసం 32 మంది బలి అయ్యారు. తుపాను వల్ల బాగా దెబ్బ తిన్న వేయిన్ కౌంటీలో తన బంధువు ఇంటి వద్ద శిథిలాల్లో శుక్రవారం రాత్రి చెల్లాచెదురుగా పడి ఉన్న ఐదు శవాలను తాను, ఇతర సహాయక సిబ్బంది కనుగొన్నామని మిస్సోరి వాసి డకోటా హెండర్సన్ తెలిపార. రాష్ట్రంలో శిథిల భవనాల్లో కనీసం డజను మంది మరణించారని అధికారులు తెలిపారు. కాగా, మూడు కౌంటీల్లో ఆరుగురు వ్యక్తులు మృతి చెందినట్లు, తుపానులు తూర్పు దిశగా అలబామా వైపు కదలగా మరి ముగ్గురు శనివారం రాత్రి పొద్దుపోయిన తరువాత గల్లంతయ్యారని మిస్సిసిపి గవర్నర్ టేట్ రీవ్స్ వెల్లడించారు. అలబామాలో ఇళ్లు. రోడ్లు ధ్వంసమయ్యాయని అధికారులు తెలిపారు. ఆర్కన్సాస్‌లో ముగ్గురు మరణించినట్లు అధికారులు ధ్రువీకరించారు. ఆర్కన్సాస్ గవర్నర్ సారాహ్ హుక్కబీ సాండర్స్, జార్జియా గవర్నన్ బ్రియాన్ కెంప్ తమ తమ ప్రాంతాల్లో ఎమర్జన్సీ ప్రకటించారు. జార్జియాలో ఇసుక తుపాను ఉద్ధృతికి శుక్రవారం కనీసం 12 మంది మరణించారు. కాన్సాస్ హైవేపై కనీసం 50 వాహనాలు ఒకదానినొకటి ఢీకొని కుప్పలుగా పేరుకుపోగా ఎనిమిది మంది వ్యక్తులు మృతి చెందారు. టెక్సస్‌లోని అమరిల్లోలో ఇసుక తుపాను ధాటికి కార్లు ప్రమాదానికి గురి కాగా ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు అధికారులు తెలిపారు. ఇది ఇలా ఉండగా, ఓక్లహోమా రాష్ట్రంలో 130 పైచిలుకు కార్చిచ్చులు రేగగా కొన్ని కమ్యూనిటీల్లో జనాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. అక్కడ సుమారు 300 ఇళ్లు దెబ్బ తినడమో, ధ్వంసం కావడమో జరిగింది. సుమారు 689 చదరపు కిలోమీటర్ల ప్రాంతం దగ్ధమైందని, ఓక్లహోమా నగరం ఈశాన్య ప్రాంతంలో తన సొంత ఇంటిని నష్టపోయానని గవర్నర్ కెవిన్ స్టిట్ మీడియా గోష్ఠిలో వెల్లడించారు.

# నైట్ క్లబ్‌లో అగ్నిప్రమాదం



నార్త్ మెసిడోనియాలోని తూర్పు ప్రాంత పట్టణం కొకానిలో ఆదివారం తెల్లవారు జామున ఒక నైట్‌క్లబ్‌లో సంభవించిన భారీ అగ్ని ప్రమాదంలో 51 మంది వ్యక్తులు దుర్మరణం చెందినట్లు, 100 మందికి పైగా గాయపడినట్లు దేశీయాంగ శాఖ మంత్రి పాంచె తొష్‌కోవ్‌స్కీ మీడియా గోష్ఠిలో వెల్లడించారు. పల్స్ నైట్‌క్లబ్‌లో ఒక స్థానిక పాప్ బృందం కచేరి సమయంలో తెల్లవారు జామున సుమారు 2.35 గంటలకు మంటలు ప్రజ్వరిల్లాయని తొష్‌కోవ్‌స్కీ తెలిపారు. మండే స్వభావం కలిగిన వస్తువులు వాడడం వల్లే సీలింగ్‌కు నిప్పు అంటుకుందని ఆయన చెప్పారు. క్లబ్‌లో గందరగోళ దృశ్యాలు వీడియోలో కనిపించాయి. దట్టంగా కమ్ముకున్న పొగ మధ్య యువజనులు పరుగులు తీయడం, సాధ్యమైనంత త్వరగా తప్పించుకు బయటపడాలని సంగీతకారులు జనాన్ని కోరుతుండడం వీడియోలో కనిపించింది. క్షతగాత్రులను రాజధాని స్కోప్జె సహా దేశవ్యాప్తంగా గల ఆసుపత్రులకు తరలించినట్లు, అనేక మందికి తీవ్రంగా కాలిన గాయాలు అయినట్లు అధికారులు తెలియజేశారు. అనేక వాలంటీర్ సంస్థలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నాయి. 118 మందిని ఆసుపత్రుల్లో చేర్పించినట్లు ఆరోగ్య శాఖ మంత్రి అర్బెన్ తరవరి తెలిపారు. ఇరుగుపొరుగు దేశాల నుంచి సహాయ కార్యక్రమాలకు ప్రతిపాదనలు అందాయని ఆయన తెలిపారు. 'మేము శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాం. ఈ విషాద ఘటనలో యువజనుల సాయంతో సాధ్యమైనంత ఎక్కువ మందిని రక్షించేందుకు గరిష్ఠ స్థాయిలో యత్నిస్తున్నాం' అని మంత్రి విలేకరులతో చెప్పారు. 20 లక్షల కన్నా తక్కువ జనాభా కలిగిన మెసిడోనియాలో ఇటీవలి కాలంలో సంభవించిన అత్యంత విషాద ఘటన ఇది. 'మెసిడోనియాకు ఇది సంక్లిష్ట, అత్యంత విషాదకర దినం. అనేక మంది యువజనులు ప్రాణాలు కోల్పోవడం దుర్భరం' అని ప్రధాని హ్రిస్టిజన్ మిక్కోస్కి 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# యెమెన్‌లో అమెరికా దాడులు



యెమెన్‌లో అమెరికా జరిపిన దాడుల్లో 24 మంది మరణించారు. ఆ దాడులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, 'హౌతీల సమయం అయిపోయింది' అని స్పష్టం చేశారు. ఆయన ఈ సందర్భంగా ఇరాన్‌ను కూడా హెచ్చరించారు. హౌతీలకు మద్దతు తక్షణం ఆపాలని ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక జారీ చేశారు. 'హౌతీ ఉగ్రవాదులు అందరికీ హెచ్చరిక. వారి సమయం ముగిసింది. ఇప్పటి నుంచి మీ దాడులకు ఫుల్‌స్టాప్ పెట్టవలసిందే. కాదంటే గతంలో ఎన్నడూ చూడనంతగా నరకం చూస్తారు' అని ట్రంప్ సోషల్ మీడియాచ పోస్ట్‌లో హెచ్చరిక జారీ చేశారు. హౌతీలు బలంగా ఉన్న యెమెన్ రాజధాని సానాలో అమెరికా జరిపిన దాడుల్లో 13 మంది పౌరులు, మరి 11 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో నలుగురు చిన్నారులు, ఒక మహిళ ఉన్నారు. ఇది ఇలా ఉండగా, యెమెన్‌పై అమెరికా జరిపిన దాడుల్లో మహిళలు, పిల్లలతో సహా మృతుల సంఖ్య 31కి పెరిగినట్లు హౌతీ రెబెల్స్ అధీనంలోని ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. శనివారం రాత్రి దాడుల్లో మరి 101 మంది గాయపడినట్లు మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి అనీస్ అల్ అస్బాహి తెలిపారు. అమెరికా బాంబు దాడులతో సానా చుట్టుపక్కల ప్రాంతాలో భూమి కంపించింది. దీనితో అందరూ భూకంపం వచ్చిందని భ్రమపడ్డారు. ట్రంప్ యుద్ధ నేరాలకు పాల్పడుతున్నారని హౌతీ పొలిటికల్ బ్యూరో ఆరోపించింది. ఆ దాడులకుసమాధానం చెప్పేందుకు యెమెన్ సాయుధ దళాలు సిద్ధంగా ఉన్నాయని బ్యూరో హెచ్చరించింది. గత దశాబ్దంలో యెమెన్‌లోని ఎక్కువ భూభాగాన్ని హైతీలు తమ అధీనంలోకి తీసుకున్నారు. 2023 అక్టోబర్‌లో ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం ప్రారంభమైన తరువాత దాని తీరంలోని ఓడలపై హౌతీలు దాడులు ప్రారంభించారు. ఇది ప్రపంచ వాణిజ్యానికి ఆటంకంగా మారింది. గాజాలో యుద్ధంపై పాలస్తీనియన్లకు సంఘీభావంగా ఈ దాడులు జరుపుతున్నట్లు హౌతీలు చెబుతున్నారు. కాగా, 2023 నుంచి హౌతీలు 174 పర్యాయాలు అమెరికా యుద్ధ నౌకలపై, 145 సార్లు వాణిజ్య నౌకలపై దాడి చేసినట్లు సమాచారం.

# హోం గార్డ్ రాములుకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) మార్చి 17 :** జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డ్ గా గత 25 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రాములు ను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారు అని శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పోలీస్ విభాగంలో సుదీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని అన్నారు. కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, ఆర్.ఐ కిరణ్ కుమార్,ఆర్ఎస్ఐ సుమన్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సులభతర విద్యా బోధన




**ములుగు ప్రతినిధి (మన వెలుగు) మార్చ్ 17 :**ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.సోమవారం గోవిందరావు పేట మండలం చల్వాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ) తో విద్య బోధన ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు కంప్యూటర్ లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావనలు కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగాహారాలు, తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఈరోజు జిల్లా వ్యాప్తంగా 05 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ సహకారంతో వర్చువల్ రియాల్టీ విధానములో పాఠాలు చెప్పేలా ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 3 నుండి 5 తరగతి విద్యార్థులకు కనీస విద్య ప్రమాణాలు, అభ్యాసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంగా ఏఐ ద్వారా బోధిస్తున్నట్లు తెలిపారు. దీనిపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు.ఇప్పటికే ఆరు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని ప్రారంభించగా అక్కడ మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పాటు ములుగు జిల్లాలో కూడా ఈరోజు నుండి అమలు చేస్తున్నట్లు తెలిపారు.పదవ తరగతి విద్యార్థులతో ఇష్ట గోష్టి.విద్యార్థులు లక్ష్యసాధన కై శ్రమించాలి.భయం వీడి.. పట్టుదలతో చదవాలి.మంచి ఫలితాలతోనే ఉన్నత అవకాశాలు.ఎస్ ఎస్ సి పరీక్షలు జీవితానికి టర్నింగ్ పాయింట్.పదవ తరగతి పరీక్షలకు వచ్చే 4 రోజులు చాలా ముఖ్య మైనవి - బాగా చదవాలి. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి. 10వ తరగతిలో 100% ఫలితాలు సాధించాలి.విద్యార్థుల స్టడీ అవర్స్ ను పరిశీలించిన ...కలెక్టర్.పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ ను పరిశీలించి విద్యార్థులను ప్రోత్సహించి, పదవ తరగతిలో 100% ఫలితాలు సాదించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు అంటే భయం వీడి పట్టుదలతో చదవి మెరుగైన ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులకు, తమ ఊరికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదవడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చనీ తద్వారా లక్ష్యం మేరకు ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థుల స్టడీ అవర్స్ తీరును గమనించి ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులతో మాట్లాడుతూ భయం వీడాలని, పరీక్షల సమయంలో మానసిక ఆందోళన పడవద్దని పరీక్షలు ప్రశాంత వాతావరణం లో రాయాలని లక్ష్యంతో చదివి తల్లిదండ్రుల కలల సహకారాన్ని నిలబెట్టాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలెక్టర్ ఇస్తా గోష్టిగా మాట్లాడారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి తెలుసుకొని వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వారికి అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఇతర వసతులను పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాలలో సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు.అనంతరం జెడ్ పి హెచ్ ఎస్, కె జి వి బి స్కూలు విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ చేసి కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు కంటి లోపం లేకుండా ఉండాలంటే సమీకృత ఆహారమును తీసుకోవాలని ఎక్కువగా ఫ్రూట్స్ క్యారెట్స్ తీసుకొని ఆరోగ్యమును జాగ్రత్తగా ఉన్నట్లయితే ప్రతి కాంపిటీషన్లో సులభంగా విజయం సాధించవచ్చునని తెలిపినారు.ఈ కార్యక్రమంలో డి ఈ ఓ పాణిని, డా. శ్రీనివాస్, డా. జయ ప్రద, ఎం ఈ ఓ దివాకర్, ఎం పి డి ఓ జవహర్ రెడ్డి, తహసిల్దార్ సృజన్, ఏ ఎం ఓ మల్లారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హట్కర్ సమ్మయ్య, చల్వాయి ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ముంజల విజయ, ఉన్నత పాఠశాల చైర్మన్ తెల్ల హరిత ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నెలకు 2500 రూపాయలు ఇవ్వాలి



**కరీంనగర్ (మన వెలుగు) మార్చి 17 :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళా సాధికారత కోసం ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయడం లేదని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ పద్మ అన్నారు. ఈరోజు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అనుకుందలాల్ మిశ్రా భవన్లో మహిళా కార్మికుల సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ పని ప్రదేశాలలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వేధింపులకు వివక్షతకు నిరంతరం మహిళలు గురవుతూనే ఉన్నారని అన్నారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీలో చట్టంలో ఉన్న ప్రకారం పని ప్రదేశాలలో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. శ్రామికులు పడే ప్రదేశాల్లో శ్రమ దోపిడికి గురైతే మహిళలు పని ప్రదేశాలలో నివాసాలలో కుటుంబాలలో కూడా శ్రమ దోపిడి గురవుతూనే ఉంటున్నారని పురుషులతో సమానంగా సమాజంలో సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వాన్ని సాధించినప్పుడే ఈ సమాజం ముందుకు వెళ్తుందని అందుకోసం మహిళలందరినీ చైతన్యపరిచి తమ హక్కుల కోసం ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ సబ్ కమిటీ నాయకురాలు సుశీల మాతంగి మానస విజయలక్ష్మి సరిత వజ్రమ్మ లక్ష్మి అంజలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

## - అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు.



**ములుగు ప్రతినిధి (మన వెలుగు) మార్చి 17 :** ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 19 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యోగ ఉపాధి, ఆసరా పెన్షన్లు, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఇంటికే భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాలు



**భద్రాద్రి (మన వెలుగు) మార్చి 17 :** శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రుల కల్యాణ తలంబ్రాలను కోరుకున్న భక్తుల ఇళ్లకు చేర్చాలని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఎప్పటిలాగానే ఈ సారి కూడా తెలంగాణ దేవాదాయ శాఖ సహకారంతో రాములోరి కల్యాణ తలంబ్రాలను హోం డెలివరీ చేసే పవిత్ర కార్యానికి సంస్థ శ్రీకారం చుట్టింది.తలంబ్రాలు కావాల్సిన భక్తులు టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాలతో పాటు సంస్థ వెబ్‌సైట్ %స్త్రంతీఎశ్రీ.శీస్త్రఙఠ్‌ఱఎం.ఫీ.ఱఅ% లో రూ.151 చెల్లించి.. వివరాలను నమోదు చేసుకోవాలి. శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవం అనంతరం ఈ తలంబ్రాలను భక్తులకు సంస్థ హోం డెలివరీ చేస్తుంది.హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో సోమవారం భద్రాద్రి శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్‌ను టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ ఆవిష్కరించి.. తలంబ్రాల బుకింగ్‌ను ప్రారంభించారు. భద్రాద్రిలో ఏప్రిల్ 6న అంగరంగ వైభవంగా జరిగే శ్రీరామనవమి వేడుకలకు వెళ్లలేని భక్తులు ఈ సేవల్ని వినియోగించుకోవాలని టీజీఎస్ఆర్టీసీ కోరుతోందని సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. రాష్ట్రంలోని అన్ని లాజిస్టిక్స్ కౌంటర్లతో పాటు ఆన్‌లైన్ ద్వారా కూడా తలంబ్రాలను బుక్ చేసుకోవచ్చని చెప్పారు. సంస్థ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా భక్తుల వద్ద నేరుగా ఆర్డర్లను స్వీకరిస్తారని తెలిపారు. తలంబ్రాల సేవను పొందాలనుకునే భక్తులు టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ ఫోన్ నంబర్లైన 040-69440069, 040-69440000ను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ వి.రవిందర్, ఈడీ మునిశేఖర్, సీటీఎం(కమర్షియల్) శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కేశవపట్నం (మన వెలుగు) మార్చి 17 :** మొలంగూర్ క్రాస్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను చూసి కాంగ్రెస్ నాయకుడు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి చలించిపోయాడు.. కరీంనగర్ నుండి వర్ధన్నపేట వెళ్తున్న నరేందర్ రెడ్డి ప్రమాదంలో గాయపడ్డ మొలంగూర్ గ్రామానికి చెందిన దండు కొమురయ్య ను, డానియల్ ను తన సొంత వాహనంలో హుటాహుటిన హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నాడు..కొమురయ్య నడుపుతున్న మోటార్ సైకిల్ ను పెద్దపల్లి నుండి వరంగల్ వైపు వెళ్తున్న డానియాల్ అనే వ్యక్తి రాయల్ ఇన్ ఫీల్డ్ వాహనంతో బలంగా ఢీకొట్టాడు. వివరాల్లోకి వెళితే శంకరపట్నం మండలం మొలంగురు గ్రామానికి చెందిన దండు కొమురయ్య 55. మొలంగూరు నుండి హుజురాబాద్ కు వెళుతుండగా మార్గమధ్యలో మొలంగూర్ పెట్రోల్ బంకు ఎదురుగా రాజీవ్ రహదారి పైన పెద్దపల్లి నుండి వరంగల్ వెళుతున్నటువంటి రాయల్ ఎన్ఫీల్డ్ డేనియల్ దండు కొమురయ్య బైకును వెనుక నుండి ఢీకొనడంతో దండు కొమురయ్య తలకు మరియు కుడి కాలుకు దెబ్బ తగలడంతో ఒక్కసారిగా కింద పడడంతో కరీంనగర్ నుండి వర్ధన్నపేటకు వెళ్తున్న నరేందర్ రెడ్డి , క్షతగాత్రులను హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ప్రభుత్వ హాస్పిటల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**కరీంనగర్ టౌన్ (మన వెలుగు) మార్చి 17 :** కరీంనగర్ లోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేయుచున్న 300 మంది కార్మికులకు గత నాలుగు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుడికందుల సత్యం డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా హాజరైన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుడికందుల సత్యం మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సుమారుగా 300 మంది కార్మికులు స్వీపర్లుగా, పరిశుభ్రత చేసే బాధ్యత గా పనిచేస్తున్నారని అన్నారు. ఇట్టి కార్మికులను టెండర్లు దక్కించుకున్న యజమాని కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు. స్కావెంజర్ల చేత బాత్రూములు శుభ్రం చేయించాల్సి ఉండగా స్వీపర్లు ఫ్లోర్ క్లీనర్ లను బాత్రూములు కడిగిస్తూ అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. కనీస వేతనాల చట్టం ప్రకారం కార్మికులకు 26వేల రూపాయల జీతం ఇవ్వాల్సి ఉండగా కేవలం 14,300 ఇస్తున్నారని అందులో నుండి 3300 రూపాయలు యజమాని వివిధ ఖర్చుల కింద ఆపుకుంటూ కేవలం 11300 చెల్లిస్తున్నారని కార్మికుల ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని ఇప్పటికైనా యాజమాన్యం కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని నాలుగు నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే మంజూరు చేయాలని డిఎం అండ్ హెచ్ ఓ, సూపరిండెంట్ దృష్టి సారించి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని లేదంటే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కార్మిక సంఘం నాయకులు సుగుణ, రేఖ శారద రాజేశ్వరి జమున అంజలి శంకరమ్మ, లత, ఎన్. శారద ,సరళ ,రాజు కొమ్ము శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

TEL:T/TG/2024/0814
మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



## డంపింగ్ యార్డ్ తొలగించాలని ప్రజావాణిలో ఫిర్యాదు



**కరీంనగర్ (మన వెలుగు) మార్చి 17 :** కొత్తపల్లిలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి కరీంనగర్ మున్సిపాలిటీ కార్పొరేషన్ లోని చెత్తంతా తరలించడం ద్వారా కరీంనగర్ నుంచి వచ్చే దారుల వెంబడి ఇరువైపులా చెత్త పడడం అంతేకాకుండా దారి మొత్తం చెత్త బండ్లతో రద్దీగా మారుతుంది ఇది కొత్తపల్లి పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బందిని కలిగిస్తూ రోడ్లపై పడ్డ చెత్త ద్వారా యాక్సిడెంట్లు కూడా జరిగి ప్రజల ప్రాణాలు ప్రమాదంలో గురికావడం జరిగింది అంతేకాకుండా ఈ డంపింగ్ యార్డ్ అనుకుని ఉన్న రైతులు పొలాలకు కూలీలు రాకపోవడం పక్కనే ఉన్న పశువుల శాఖలో దాదాపు 15 బర్రెలు దూడలు మరణించి రైతులకు శాపంగా మారింది అంతేగాకుండా పక్కనే ఉన్న దళిత కాలనీలోని ప్రజల ఆరోగ్యాలు మొత్తం అనారోగ్యాలుగా మారి వారికి ఒక శాపంగా మారింది ఈ సందర్భంగా కొత్తపల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో బిజెపి పార్టీ ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నిస్తూ ఈ విధంగా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తున్నాము ప్రజల ప్రాణాలను లెక్కచేయకుండా ప్రభుత్వం మరియు అధికారులు నిర్లక్ష్యం దురదృష్టం అంతేకాకుండా వేలకోట్లతో నిర్మిస్తున్న మనోహరాబాద్ కొత్తపల్లి జంక్షన్ ఆనుకుని ఉన్న ఈ డంపింగ్ యార్డ్ ప్రజల కళారూపానికి నిదర్శనమైన జంక్షన్ కు శాపంగా మారింది కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన జంక్షన్ మరికొద్ది రోజుల్లో ప్రారంభమవుతుంది ఈ సమయంలో ఈ డంపింగ్ యార్డ్ ఇక్కడ ఏర్పాటుచేసి రైల్వే జంక్షన్కు ఎవరిని రాకుండా అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని అడ్డుకుంటుంది కాబట్టి వెంటనే ఈ డంపింగ్ యార్డ్ ని ఇక్కడి నుంచి తొలగించాలి అని తీవ్రంగా బిజెపి పార్టీ ప్రతిఘటిస్తుంది ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షులు ముత్తునూరి హరీష్ మాజీ అధ్యక్షులు కేంచ శేఖర్ జిల్లా మజ్దూర్ సెల్ కన్వీనర్ కారం రవి ప్రసాద్, జిల్లా దళిత మోర్చా కార్యదర్శి ఎర్రోళ్ల ప్రదీప్ కోటగిరి శ్రీనివాస్ బిజెపి నాయకులు దేశరాజు పల్లి దళిత కాలనీ ప్రజలు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆవేదన తెలియజేశారు.

## వచ్చి రాని వైద్యానికి.. గిరిజనుడి బలి

**- హుటాహుటిన శవం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

**- బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ హైడ్రామా**

**- హాస్పిటల్ ముందు ఆందోళన**




**రంగారెడ్డి (మన వెలుగు) మార్చి 17 :** గ్రామీణ నిరుపేదల ప్రాణాలంటే లెక్కలేదు.. ఖరీదైన వైద్యం పేరుతో ప్రాణాలు కాపాడుతామని అందమైన ఆకర్షణీయమైన బోర్డులు పెట్టి చివరకు వచ్చిరాని వైద్యంతో అమాయకుల ప్రాణాలు తీసేందుకు కారణమవుతున్నారు. జ్వరంతో బాధపడుతున్న వ్యక్తి చికిత్స కోసం వచ్చి చివరకు శవమైపోయాడు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో జరిగిన ఈ సంఘటనతో ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఆస్పత్రిలో చనిపోయిన వ్యక్తి మృతదేహాన్ని హుటాహుటిన ఆసుపత్రి యాజమాన్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేసింది. చివరకు బంధువులు సామాజిక నాయకులు రంగం ప్రవేశం చేసి ఆసుపత్రి యాజమాన్యాన్ని నిలదీయడంతో అసలు కథ వెలుగు చూసింది. షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం కోనాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని లచ్చిరాం తండాకు చెందిన వి. సామ్య నాయక్ అనే గిరిజన వ్యక్తి జ్వరంతో బాధపడుతూ స్థానిక ధన్వంతరి వైద్యుడు వెంకటేష్ వద్దకు వచ్చాడు. అయితే మెరుగైన ట్రీట్మెంట్ కోసం తను స్థాపించిన మరో బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఈనెల 14న చేర్చాడు. (ఈ హాస్పటల్ కూడా మేనేజ్మెంట్ ఇతనిదే) అయితే కొన్ని రోజులుగా అతనికి ఆసుపత్రిలో ఉంచి ఇతర డాక్టర్లతో చికిత్స చేస్తున్నారు. సామ్యా నాయక్ కు ఆరోగ్యం క్షీణించింది ప్లేట్లెట్స్ తక్కువగా ఉన్నాయని అతనికి డెంగ్యూ ఉందని నిర్ధారించారు. నిన్న ఆకస్మికంగా సామ్యా నాయక్ ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఆందోళన మొదలైంది. ఆసుపత్రిలో రాత్రి సామ్యా నాయక్ మృతి చెందడంతో, చెప్పా పెట్టకుండా సామ్యా నాయక్ శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి చాకచక్యంగా తరలించి చేతులు దులుపుకు న్నారు ఆసుపత్రి యాజమాన్యం. అయితే గిరిజనులు పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగడంతో ఆసుపత్రి యాజమాన్యం పోలీసులను ఆశ్రయించారు. దీంతో భారీ ఎత్తున పోలీసులను ఏర్పాటు చేసి బందోబస్తు పెట్టారు. ఇంతవరకు బాగానే ఉంది. అయితే వచ్చేదాని వైద్యంతో తన తండ్రి ప్రాణం తీశారని ఆసుపత్రి యాజమాన్యం చికిత్సపై తమకు అనుమానాలు కూడా ఉన్నాయని మృతుడి కుమారుడు రమేష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. షాద్ నగర్ పోలీసుల అదుపులో బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు ఉన్నారు. పెద్ద ఎత్తున గిరిజన నాయకులు సామ్యా నాయక్ బంధువులు పోలీస్ స్టేషన్ చేరుకున్నారు. దీంతో అక్కడ కూడా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ వద్ద ఉద్దీతత వాతావరణం నెలకొనడంతో కడ్తాల సీఐ శివప్రసాద్, కొందుర్గు ఎస్సై రవీందర్ నాయక్ తదితర పోలీసు సిబ్బంది గిరిజన నాయకులను ప్రజలను స్టేషన్ నుండి బయటికి పంపించారు. న్యాయం చేయాలని గిరిజనులు పట్టుబట్టారు. దీంతో స్థానిక గిరిజన నాయకులు కొందరు పోలీస్ స్టేషన్ చేరుకుని బాధిత కుటుంబ సభ్యులు గ్రామ నాయకులు తండా వాసులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి సంబంధించిన ఒక మహిళా డాక్టర్ మరో డాక్టర్ ను పోలీస్ స్టేషన్లో ఉంచారు. అదేవిధంగా ఈ ఆసుపత్రి కి సంబంధించి మేనేజ్మెంట్ నిర్వహిస్తున్న ధన్వంతరి వైద్యుడు వెంకటేష్ ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ ను పోలీసు అధికారి ప్రశ్నించి అతని విద్యార్హత గురించి తెలుసుకొని చివాట్లు పెట్టారు. సామ్యా నాయక్ ఆకస్మిక మృతి వ్యవహారంతో ఉద్దేక్తత వాతావరణం నెలకొన్న సందర్భంగా గిరిజనులు ఆసుపత్రి ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇలాంటి ఆమంచన్య సంఘటనలు జరగకుండా ఎస్సై సుశీల, శరత్ అక్కడ బందోబస్తు నిర్వహించారు. ఆస్పత్రి ముందు సామాజిక నాయకుడు యువసత్తా లక్ష్మణ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యం చేయడం చేతకాకపోతే ఊరుకోవాలని అమాయకుల ప్రాణాలను హరించడం అన్యాయమని మీడియా ముందు వాపోయారు. వచ్చిరాని వైద్యం చేస్తూ పట్టణంలో ప్రైవేట్ ప్రాక్టీషనర్ గా పనిచేస్తున్న వెంకటేష్ బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఏర్పాటు చేసి కొంతమంది వైద్యులను ఏర్పాటు చేసుకొని వారి ద్వారా వైద్యం చేయించడం జరుగుతుందని తెలిపారు. పేషంట్ల ప్రాణాలపైకి వచ్చేవరకు ఏం చేస్తున్నారని, ఒకవేళ చనిపోతే అంతా హరిబరిగా శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం ఎందుకని ప్రశ్నించారు. ఈ సంఘటనపై పూర్తి విచారణ జరిపి దోషులను శిక్షించాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా గిరిజన నాయకులు పెద్దలు సమక్షంలో నిర్వహించిన పంచాయతీలు సామ్య కుటుంబానికి 6 లక్షల రూపాయలు ప్రాణం ఖరీదు కట్టారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అదేవిధంగా మరికొంతమందికి ఒక లక్ష రూపాయలు ఖర్చులకోసం (ఎవరైనా చస్తే గద్దల్లా వాలే వాళ్ళు) ఇచ్చారని చెబుతున్నారు. మొత్తానికి గిరిజనుడి ప్రాణం ఖరీదు ఆరు లక్షలకు సెటిల్మెంట్ చేయడం గమనార్హం. షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో ఈ వ్యవహారంపై కేసు నమోదు అయింది. మృతుడి కుమారుడు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శరత్ తెలిపారు. ఆసుపత్రి నిర్వాహకులపై అనుమానాలు ఉన్నాయని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శరత్ తెలిపారు. ప్రైవేట్ ప్రాక్టీషనర్ గా పట్టణంలో వైద్యం అందిస్తున్న వెంకటేష్ ఇటీవల బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుచేసి కొంత మంది వైద్యులను నియమించి తన వద్దకు వచ్చే వారిని ఈ ఆసుపత్రికి తరలిస్తూన్నట్టు అతని బాధితులు పేర్కొంటున్నారు. గతంలో కూడా ఇతనిపై ఆరోపణలు వచ్చిరయని వైద్యంతో వెంకటేష్ పై అనేక ఆరోపణలు ఉన్నాయి. సంఘంలో కొంతమంది పెద్దల పలుకుబడితో తన వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా అభివృద్ధి చేసుకుంటున్న వెంకటేష్ పై అనేక విమర్శలు వస్తున్నాయి. కేశంపేట రోడ్డులో ఆర్.ఎం.పి వైద్యుడిగా చలామణి అవుతున్న వెంకటేష్ మెడలో స్టెతస్కోప్ వేసుకొని బహిరంగంగా వైద్యం చేస్తున్నాడు, ప్రాథమిక వైద్యం కాకుండా అన్ని రకాల ఇంజక్షన్లు మందులు సెలైన్లు ఇస్తున్నట్లు బాధితులు చెబుతున్నారు. వైద్యశాఖ నియమాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వెంకటేష్ పై గతంలో అనేక ఆరోపణలు వస్తున్నప్పటికీ అతని ఏదో విధంగా మేనేజ్మెంట్ చేసుకున్నట్లు కొందరు వైద్యులు చెబుతున్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఇతని వైద్య లీలలపై దృష్టి సారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.


## ఆర్థిక ఇబ్బందులతో భార్యభర్తలు ఆత్మహత్య





**సిద్దిపేట (మన వెలుగు) మార్చి 17 :** రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం వారిది. కూలీ పనులు చేసుకుంటనే నాలుగు వేళ్ళు నోట్లోకి పోయేది. దీనికి తోడు నలుగురు పిల్లల పోషణ మరింత భారంగా మారింది. దీంతో కుటుంబంలో కలహాలు మొదలయ్యాయి. మనస్తాపంతో భార్య ఆత్మహత్యకు పాల్పడింది. చికిత్స పొందుతూ ఆమె మరణించిందనే వార్త విన్న కాసేపటికే ఆమె భర్త కూడా బలవన్మరణానికి పాల్పడ్డాడు. దీంతో నలుగురు పిల్లలు అనాథలుగా మిగిలారు. ఈ హృదయవిదారక ఘటన సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం... తొగుట మండలం ఎల్లారెడ్డిపేటకు చెందిన కెమ్మసారం నాగరాజు(40)కు పదేళ్ల కిందట రేణుకతో వివాహమై ఇద్దరు పిల్లలు కలిగారు. ఆరేళ్ల క్రితం కుటుంబ కలహాలతో ఆమె ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. భాగ్యలక్ష్మి(35)తో నాగరాజుకు రెండో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు లక్ష్మీ, శ్రావణ్ జన్మించారు. నాగరాజు కుటుంబం స్థానికంగా ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో నివాసముంటోంది. కూలీపనులు చేసుకుని నాగరాజు భార్యాబిడ్డలను పోషించుకుంటున్నాడు. పురుగుమందు తాగి ఆత్మహత్య :- అయితే, ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో భాగ్య ఆదివారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో తమ ఇంట్లోనే పురుగుమందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన ఇరుగుపొరుగు ఆమెను సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా.. భాగ్య అప్పటికే చనిపోయిందని వైద్యులు చెప్పారు. అప్పటిదాకా అక్కడే ఉన్న నాగరాజు భార్య మరణవార్త విన్న వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోయాడు. కాసేపటికి తన కుటుంబీకులకు ఫోన్ చేసి తాను కూడా పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పి కట్ చేశాడు. కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వగా.. నాగరాజు సెల్ఫోన్ సిగ్నల్ ఆధారంగా పోలీసులు అతడు ఉన్న లొకేషన్ను వెళ్లారు. సిద్దిపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి సమీపంలోని చెట్ల మధ్య అచేతనంగా పడి ఉన్న నాగరాజును రాత్రి ఎనిమిది గంటలప్పుడు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. కేసు నమోదు చేసిన తొగుట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తల్లిదండ్రులను కోల్పోయి నలుగురు పిల్లలు అనాథలు కావడంతో గ్రామంలో తీవ్రవిషాదం నెలకొంది. కాగా, తల్లిదండ్రుల మరణంతో అనాథలుగా మారిన చిన్నారులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీ,ట్రాక్టర్ పట్టివేత



**మెట్ పల్లి (మన వెలుగు) మార్చి 17** సోమవారం అక్రమంగా ఇసుకను దొంగతనంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ఒక లారీ మరియు ఒక ట్రాక్టర్ ను పోలీసులు మరియు రెవెన్యూ సిబ్బంది లారీని జగిత్యాల వైపు నుండి మెట్ పల్లికి వస్తుండగా మెట్ పల్లి పాత బస్టాండ్ వద్ద,మరొక్క ఇసుక ట్రాక్టర్ జగ్గ సాగర్ నుండి వస్తుండగా జగ్గాసాగర్ శివారులో ట్రాక్టర్ ను పోలీసులు మరియు రెవెన్యూ సిబ్బంది కలిసి పట్టుకొని తదుపరి చర్య నిమిత్తం మెట్పల్లి పోలీస్ స్టేషన్ లో అప్పగించగా రెవెన్యూ ఆర్ ఐ ఫిర్యాదు మేరకు ఎస్సై కిరణ్ కుమార్ అక్రమంగా తరలిస్తున్న లారీ ఓనర్ డ్రైవరు మరియు ట్రాక్టర్ ఓనర్ డ్రైవర్ల పై కేసు నమోదు చేసి తదుపరి చర్య నిమిత్తం ఇసుక లారీని ట్రాక్టర్ ను మండల రెవెన్యూ అధికారికి మరియు లారీ ఓనర్ మరియు డ్రైవర్ను ట్రాక్టర్ ఓనర్ మరియు డ్రైవర్లను కోర్టుకు తదుపరి చర్య నిమిత్తం పంపించడం జరుగుతుందని సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి




**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) మార్చి 17 :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 35 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత ఆర్డీఓ లు మధుసూధన్, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ హకీమ్, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) మార్చి 17 :** జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## ఇందిరా మహిళ శక్తి క్యాంటిన్ ప్రారంభోత్సవం



**కొడంగల్ (మన వెలుగు) మార్చ్ 17:** కొడంగల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తిరుపతి రెడ్డి గారు ఇందిరా మహిళ శక్తి క్యాంటిన్ ప్రారంభం చేశారు. పట్టణ ప్రాంత నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అలాగే మహిళలు అన్ని రంగాలలో ఎదగటానికి అవకాశం కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది. ఈ కార్యక్రమం లో కాడ ఆఫీసర్ వెంకట్ రెడ్డి సార్ మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# లైంగికంగా వేధించిన కేసులో ఇద్దరు నిందితులకు 2 నెలల

## జైలు శిక్ష, ఒక్కొక్కరికి పదివేల రూపాయలు జరిమానా

**జగిత్యాల (మన వెలుగు) మార్చి 17 :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన పీట్ల సూరి వయస్సు 21 సంవత్సరాలు, కొమిరి నరేష్ వయస్సు 20 సంవత్సరాలు అనే ఇద్దరు యువకులు మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగికంగా వేధించిన కేసులో నిందితులకు 2 నెలల జైలు శిక్ష , ఒక్కొక్కరికి పదివేల రూపాయలు జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి నీలిమ తీర్పునిచ్చారు.

# 100 ఎకరాల భూ కబ్జా చేసిన వారి పై చర్యలు

## తీసుకోవాలని ప్రజావాణిలో ఫిర్యాదు



**జగిత్యాల రూరల్ (మన వెలుగు) మార్చి 17 :** బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ మాట్లాడుతూ... నర్సింగాపూర్ గ్రామం 437, 251 సర్వే నంబరులో వందల కొద్ది ఎకరాల ప్రభుత్వ భూమిలో అక్రమంగా ధరణి పట్టాలు సృష్టించుకున్న వాటిని రద్దు చేయాలని బిజెపి నాయకులు ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ నర్సింగాపూర్ లో ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకోవడమే కాకుండా కొందరు అవినీతి రెవెన్యూ ఆఫీసర్ల అండతో ధరణిలో నమోదు చేశారు. అంతేకాకుండా రైతు బంధు లబ్ది పొందుతూ వస్తున్నారు. అయితే ఆ భూముల్లో ఎలాంటి వ్యవసాయం చేయకుండా ప్రభుత్వం సొమ్ము రైతుబంధు ద్వారా వృధా అవుతుంది. ల్యాండ్లో అక్రమంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు. మాములుగా పట్టా భూముల్లో ఇటుక బట్టి నిర్వహించా లన్న నాలా కన్వర్షన్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. కానీ పట్టా భూములంటూ ఆక్రమించి రైతుబంధు పొందుతూ ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నా అధికారులు పట్టించుకోక వడం అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుంది. నర్సింగాపూర్ ప్రభుత్వ భూముల కబ్జా వ్యవహారంలో రెవెన్యూ ఆఫీసర్ల హస్తం ఉంది. గతంలో జగిత్యాలలో పని చేసిన ఓ జిల్లా స్థాయి ఉన్నతాధికారులు ఉన్నారని, వారి పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి రగిళ్ళ సత్యనారాయన , రాపర్తి రాజు, పుప్పాల ప్రభాకర్, రగిళ్ల నారాయణ, ద్యవనపెల్లి జ్ఞానేశ్వర్ , చక్రాల జలపతీ, జక్కుల మహేష్, రగిల్లా ప్రణయ్, రాపర్తి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రయాన్-5 మిషన్‌కు కేంద్రం ఆమోదం




చంద్రుడిని అధ్యయనం చేయడానికి ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్-5 మిషన్‌కు కేంద్రం ఇటీవల ఆమోదం తెలిపిందని ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ ఆదివారం తెలిపారు. బెంగళూరు ప్రధాన కార్యాలయం కలిగిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్‌గా నారాయణన్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా నారాయణన్ మాట్లాడుతూ%‘%. 25 కిలోల బరువున్న రోవర్ ‘ప్రజ్ఞాన్’ను మోసుకెళ్లిన చంద్రయాన్-3 మిషన్ మాదిరిగా కాకుండా, చంద్రయాన్-5 మిషన్ చంద్రుని ఉపరితలాన్ని అధ్యయనం చేయడానికి 250 కిలోల రోవర్‌ను మోసుకెళ్తుందని అన్నారు. 2008లో విజయవంతంగా ప్రయోగించబడిన చంద్రయాన్-1, చంద్రుని యొక్క రసాయన, ఖనిజ మరియు ఫోటో-జియోలాజిక్ మ్యాప్‌లను తయారు చేసింది. 2019లో చంద్రయాన్-2 మిషన్ చంద్రుని ఉపరితలంపైకి దూసుకెళ్లడంతో ముగిసింది. చంద్రయాన్-2 ఆర్బిటర్‌లోని హై-రిజల్యూషన్ కెమెరా వందలాది చిత్రాలను పంపిందని నారాయణన్ అన్నారు. చంద్రయాన్-3 మిషన్ చంద్రయాన్-2 కు కొనసాగింపుగా, చంద్రుని ఉపరితలంపై సురక్షితంగా ల్యాండింగ్, సంచరించడంలో ఎండ్-టు-ఎండ్ సామర్థ్యాన్ని ప్రదర్శించడానికి ఉద్దేశించబడింది. ఇది ఆగస్టు 23, 2023న చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతంలో విక్రమ్ ల్యాండర్‌ను విజయవంతంగా సాఫ్ట్-ల్యాండ్ చేయగలిగింది. మూడు రోజుల క్రితం, చంద్రయాన్-5 మిషన్‌కు తమకు ఆమోదం లభించిందని, తాము జపాన్‌తో కలిసి దీనిపై పనిచేయనున్నట్లు నారాయణన్ తెలిపారు. చంద్రయాన్-4 మిషన్ 2027లో ప్రారంభించబడుతుందని భావిస్తున్నారు. చంద్రుని నుండి చంద్రుని నేల నమూనాలను సేకరించి, తదుపరి అధ్యయనం కోసం భూమికి తిరిగి తీసుకురావడం దీని లక్ష్యమని పేర్కొన్నారు. ఇస్రో భవిష్యత్ ప్రాజెక్టుల గురించి, గగన్‌యాన్‌తో సహా వివిధ మిషన్‌లతో పాటు, భారతదేశానికి భారతీయ అంతరిక్ష్ స్టేషన్ అని పిలువబడే స్వంత అంతరిక్ష కేంద్రాన్ని స్థాపించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని నారాయణన్ అన్నారు.

# 88 కోట్లు విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం



రూ. 88 కోట్లు విలువ చేసే మెథామ్‌ఫెటామైన్ టాబ్లెట్ల భారీ సరకును స్వాధీనం చేసుకున్నట్లు, ఇంఫాల్, గౌహతి మండలాల్లో అంతర్జాతీయ డ్రగ్ ముఠా సభ్యులు నలుగురిని అరెస్టు చేసినట్లు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం వెల్లడించారు. భారీ స్థాయిలో మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకోవడం దర్యాప్తు దిశగా సంపూర్ణ దృక్పథానికి ప్రబల నిదర్శనం అని కూడా అమిత్ షా అన్నారు. డ్రగ్స్‌పై నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతూనే ఉంటుందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ‘డ్రగ్స్ మాఫియాపై దయాదాక్షిణ్యాలు ఏమీ ఉండవు. డ్రగ్స్ రహిత భారత్ నిర్మాణం దిశగా మోడీ ప్రభుత్వ ప్రస్థానాన్ని వేగవంతం చేస్తూ రూ. 88 కోట్లు విలువ చేసే మెథామ్‌ఫెటామైన్ ట్యాబ్లెట్ల భారీ సరకును స్వాధీనం చేసుకున్నారు. ఇంఫాల్, గౌహతి జోన్‌లలో అంతర్జాతీయ డ్రగ్ ముఠా సభ్యులు నలుగురిని అరెస్టు చేశారు’ అని అమిత్ షా ‘ఎక్స్’ పోస్ట్‌లో తెలియజేశారు. ఈ విజయానికి నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సిబి)కి హోమ్ శాఖ మంత్రి ‘హృదయపూర్వక’ అభినందనలు తెలియజేశారు. ఒక సమాచారం ఆధారంగా ఎన్‌సిబి ఇంఫాల్ జోన్ అధికారులు ఈ నెల 13న ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారని, ఎన్‌సిబి బృందం లైలాంగ్ ప్రాంతంలో ఒక ట్రక్‌ను అడ్డుకుని, ట్రక్ వెనుక భాగంలో ఒక టూల్‌బాక్స్‌లో నుంచి 102.39 కిలోల మెథామ్‌ఫెటామైన్ ట్యాబ్లెట్లను స్వాధీనం చేసుకున్నారని ఒక అధికార ప్రకటన వెల్లడించింది. ట్రక్‌లో ఉన్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు చేసినట్లు ఆ ప్రకటన తెలియజేసింది. ఆ బృందం ఏమాత్రం ఆలస్యంచేయకుండా తదుపరి ఆపరేషన్ నిర్వహించి, లైలాంగ్ ప్రాంతంలో ఆ నిషిద్ధ డ్రగ్స్ అందుకున్నట్లుగా అనుమానిస్తున్న వ్యక్తిని పట్టుకున్నదని ఆ ప్రకటన తెలిపింది. డ్రగ్స్ అక్రమరవాణాకు ఉపయోగించిన ఒక నాలుగు చక్రాల వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నట్లు, ఆ తరువాత సదరు వ్యక్తిని అరెస్టు చేసినట్లు ప్రకటన తెలియజేసింది. ఆ నిషిద్ధ డ్రగ్స్‌కు అనుమానిత మూలస్థానం మణిపూర్‌లోని మోరెహ్ పట్టణం అని, ఈ కేసులో పాత్ర ఉన్న ఇతరుల పట్టివేతకు మరింత దర్యాప్తు సాగుతోందని ప్రకటన తెలియజేసింది.

# అల్లుడితో వివాహేతర సంబంధం...

## అల్లుడితో కలిసి భర్తను చంపిన భార్య

### - హత్య చేసి ఆకస్మిక మరణంగా చిత్రీకరణ



**మహబూబ్ నగర్ (మన వెలుగు) మార్చి 17 :** తన పెదనాన్న మరణంపై అనుమానం ఉందని తమ్ముడి కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేయడం, ఊపిరి ఆడకుండా చేయడంతోనే చనిపోయాడంటూ పోస్టుమార్టం రిపోర్టులో బయటపడటంతో అసలు విషయం బయటకు వచ్చింది. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ కమలాకర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఆయన కథనం మేరకు.. కావేరమ్మపేట శివారు రాజీవ్‌నగర్‌కాలనీలో మీనుగ కోటయ్య, మీనుగ అలివేలు తమ ఇద్దరు పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నారు. అదే కాలనీలో ఉండే అల్లుడు వరుస అయ్యే మీనుగ రాజ్‌కుమార్ తో అలివేలు వివాహేతర సంబంధం కొనసాగిస్తుండగా విషయం తెలిసిన భర్త కోటయ్య ఇద్దరిని మందలించాడు. ఈ ఏడాది జనవరి 23న రాత్రి మీనుగ కోటయ్య కులస్తులతో కలిసి షాద్‌నగర్‌లో జరిగిన ఓ శుభకార్యానికి వెళ్లి తిరిగి రాగా అలివేలు, రాజ్‌కుమార్ కాలనీలోని తమ పాత ఇంట్లో కలిసి ఉండడాన్ని చూసి నిలదీశాడు. దీంతో విషయం అందరికి చెప్పి రచ్చ చేస్తాడని భావించిన నిందితులు మద్యం మత్తులో ఉన్న కోటయ్యను కింద పడేసి గొంతుకు చున్నీ బిగించి హత్య చేశారు. అనంతరం అక్కడే పడుకోబెట్టి ఎవరి ఇంటికి వారు వెళ్లిపోయారు. మరుసటి రోజు తన భర్త రాత్రి ఫంక్షన్‌కు వెళ్లి తిరిగిరాలేదంటూ అలివేలు పిల్లలను నిద్రలేపి బంధువులు, చుట్టుపక్కల వారిని వెంటపెట్టుకొని పాత ఇంటికి వచ్చింది. చలనం లేకుండా పడి ఉన్న భర్తను వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. తమ పెద్దనాన్న మరణంపై అనుమానం ఉందని తమ్ముడి కుమారుడు మీనుగ నాగయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయగా పోస్టుమార్టం రిపోర్టులో ఊపిరి ఆడకుండా చేయడంతోనే చనిపోయినట్లు బయటపడింది.అలివేలును అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. నిందితులు మీనుగు అలివేలు, రాజ్‌కుమార్ లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

# వసతుల భవనాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు

- బార్, రెస్టారెంట్, సూపర్ మార్కెట్, వంటి క్లబ్ హౌస్ ఆక్రమణ పై విముక్తి
- రేరా చేసిన మేలు ఎన్నటికీ మరువం ప్లాట్స్ ఏజమానులు




**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) మార్చి 17 :** కుత్బుల్లాపూర్ మధుర నగర్ నిజాంపేట్ వజ్రా ప్రతీక్ అపార్ట్మెంట్స్ లో అన్ని అవకతవకలే,చెప్పింది ఒకటి చేసింది ఇన్‌ఒకటి ముందుగా అపార్ట్మెంట్స్ సేల్స్ చేసేటప్పుడు కొనుగోలుదారులకు బ్రోచర్లో చూపించిన విధంగా మాకు ఇవ్వకుండా క్లబ్ హౌస్ విషయంలో చాలా అవకతవకలు జరిగాయి క్లబ్ హౌస్ ని కమర్షియల్ గా చేసుకొని పైసలు దండుకుంటున్నారు క్లబ్ హౌస్ విషయంలో గత మూడు సంవత్సరాలు నుంచి వినియోగదారులు వజ్ర పత్రిక యజమానితో పోరాటం చేస్తూనే ఉన్నారు వినియోగదారులు కొనుగోలు చేసేటప్పుడు బ్రోచర్ లో చూపించింది ఇవ్వకుండా మాకు ఎందుకు ఇలా చేశారు అని బిల్డర్ శ్రీనివాస్ రావు ను అడిగితే ఒక పది బ్లాకులు అయిన తర్వాత అప్పుడు ఇస్తానని చెప్పి కాలకయత్వం చేస్తూ క్లబ్ హౌస్ లో విజేత సూపర్ మార్కెట్ ,రూమ్స్ రెంటును ఇచ్చి బిజినెస్ రూపంలో సొమ్ము చేసుకొని వాడుకుంటున్నాడు. ఈ సందర్భంగా రామకృష్ణ , సుదీర్ మాట్లాడుతూ వజ్ర ప్రతిక్ అపార్ట్మెంట్స్ లో మూడు సంవత్సరాలుగా నివసిస్తున్నాము. ఒక సంవత్సరం తర్వాత క్లబ్ హౌస్ నిర్మాణం చేపట్టారు 60 వేల స్క్వేర్ యాడ్ ఇస్తామని మాటిచ్చి 20వేల స్క్వేర్ యార్డ్ ఇచ్చావు వజ్ర ప్రతీక్ యజమాన్యంతో చర్చలు జరిపాము విఫలం అవడంతో రేరాలో కంప్లైంట్ చేయడం జరిగింది. గత మూడు సంవత్సరాల నుంచి మా యొక్క సమస్యలను రేర సంస్థకు వివరించాము రేరా వాదోపవాదాలు విన్న తర్వాత ఉత్తర్వులు ఆర్డర్ జారీ చేసింది రేరా ద్వారా మాకు మాకు న్యాయం జరిగినందుకు తెలంగాణ రేరాకు ధన్యవాదలు తెలిపుతున్నాం అని వజ్ర ప్రతీక్ ప్లాట్స్ ఏజమానులు తెలిపారు మాకు ఇన్ని రోజుల మా పోరాటం తెలంగాణ గవర్నమెంట్ సీఎం రేవంత్ రెడ్డి అర్థం చేసుకొని అన్ని విధాలా మాకు సహాయం చేసినందుకు మా క్లబ్ హౌస్ తో పాటు మాకు అన్ని వసతులను మాకు అందించేల మాకు సహాయ సహకారులు అందించి తెలంగాణ రేరాకు చాలా రుణపడి ఉన్నాం అని వజ్ర ప్రతిక్ ఫ్లాట్స్ ఏజమానులు తెలిపారు

# ఎఫ్‌టిఏ చర్చలు పునఃప్రారంభం



ఆర్థిక సంబంధాల పెంపుదల నిమిత్తం ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ) కోసం సంప్రదింపులను దాదాపు పది సంవత్సరాల తరువాత తిరిగి ప్రారంభించినట్లు భారత్, న్యూజిలాండ్ ఆదివారం ప్రకటించాయి. సరకులు, సేవలు, పెట్టుబడి రంగాల్లో వాణిజ్యం పెంపుదలకు సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందం (సిఇసిఎ) కోసం భారత్, న్యూజిలాండ్ 2010 ఏప్రిల్‌లో సంప్రదింపులను ప్రారంభించాయి. అయితే, పది రౌండ్ల మేరకు సంప్రదింపులు సాగించిన తరువాత చర్చలను 2015 ఫిబ్రవరిలో రెండు దేశాలు ఆపివేశాయి. ‘సమగ్ర, పరస్పర ప్రయోజనకర భారత, న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ) కోసం సంప్రదింపులను ప్రారంభించినట్లు ప్రకటించేందుకు రెండు దేశాలు సంతోషిస్తున్నాయి’ అని కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, న్యూజిలాండ్ వాణిజ్య, పెట్టుబడి శాఖ మంత్రి టాడ్ మెక్‌కే సమావేశం అనంతరం ఈ ప్రకటన వచ్చింది. న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టఫర్ లుక్సాన్ నాలుగు రోజుల పర్యటనపై ఆదివారం ఢిల్లీ చేరుకున్నారు. ‘సప్లయి చైన్ సమగ్రత పెరుగుదల, మార్కెట్ సౌకర్యం మెరుగుదల సాధించడం భారత్, న్యూజిలాండ్ ఎఫ్‌టిఎ సంప్రదింపుల లక్ష్యం’ అని వాణిజ్య మంత్రిత్వశాఖ తెలియజేసింది. ‘ద్వైపాక్షిక వాణిజ్యం క్రమంగా వృద్ధి చెందుతూ ఏప్రిల్‌జనవరి 2025లో ఒక బిలియన్ డాలర్లను దాటడంతో ఎఫ్‌టిఎ సంప్రదింపుల లక్ష్యం మా దేశాల పరస్పర వృద్ధి, సంపద పెంచుతూ వాణిజ్య సంస్థలు, వినియోగదారులకు కొత్త మార్గాలను తెరవడం’ అని గోయల్ ‘ఎక్స్’ పోస్ట్‌లో తెలియజేశారు. మేధో సంస్థ గ్లోబల్ ట్రేడ్ రీసర్చ్ ఇనీషియేటివ్ (జిటిఆర్ఐ) అభిప్రాయం ప్రకారం, తిరిగి ప్రారంభించిన చర్చల్లో ప్రధాన సవాల్ టారిఫ్ వ్యవస్థల్లో అంతరం అవుతుంది. న్యూజిలాండ్ సగటు దిగుమతి టారిఫ్ కేవలం 2.3 శాతం. ఆ దేశం టారిఫ్ వర్గాలలో సగంపైగా ఇప్పటికే సుంకాల రహితం. అంటే భారతీయ సరకులకు ఇప్పటికే ఆ దేశం మార్కెట్ బాగా అందుబాటులో ఉన్నది.